పోడు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



8 లో

మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
బుధవారం | 5 | జూలై | 2023 | పేజీలు : 8

## గ్రామీణాభివృద్ధి పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి

**జూలై 10నాటికి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించాలి**

**స్మశాన వాటికకు తప్పనిసరిగా నీరు, విద్యుత్ సరఫరా చేయాలి**

**బీసీ కులవృత్తుల ఆర్థిక సహాయం పరిశీలన**

**జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**



పెద్దపల్లి, జులై 04(మనం ప్రతినిధి): గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్‌లో మంగళవారం నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, తెలంగాణకు హరితహారం, బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి స్మశాన వాటికలో తప్పనిసరిగా నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో దాదాపు 41స్మశాన వాటికలలో నీటి,విద్యుత్ సరఫరా కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితుల ప్రకారం నీటి సరఫరా, విద్యుత్ సరఫరా కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, గ్రామాలకు అందే ప్రత్యేక అభివృద్ధి నిధుల, ఆర్థిక సంఘం నిధులు, డిఎంఎఫ్టీతో ప్రణాళిక చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలోని 98గ్రామ పంచాయతీలలో నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, జులై 10వ తేది నాటికి వీటిలో నిర్మాణ పనులు తప్పనిసరిగా ప్రారంభించాలని, ఆదిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జులై 10నాటికి ప్రతి మండలంలోని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు వారి పరిధిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల వద్ద, మన ఊరు మనబడి పాఠశాల పనుల వద్ద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ నిర్మాణ పనుల వద్ద, స్థితి గతులు తెలుపుతూ ఫోటో తీసి అందించాలన్నారు. ఎలాంటి అటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తియ్యే విధంగా అధికారుల పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తెలంగాణకు హరితహారం క్రింద జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 9లక్షల మొక్కలు నాటేందుకు, ఇప్పటి వరకు 5లక్షల మేర మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తించి గుంతల తవ్వకానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశామని, లక్షా 50వేల గుంతలు తవ్వకం పూర్తి చేశామని అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ క్రింద లేబర్ టర్న్ అవుట్ పెంచి గుంతల తవ్వకం వేగవంతంగా పూర్తి చేయాలని, దీనిని ప్రత్యేకంగా ఎంపీడీవోలు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని మూడు మున్సిపాలీటీలు, రామగుండం మున్సిపాలిటి కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు హరితహారం క్రింద మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బీసీ కులవృత్తుల లక్ష ఆర్థిక సహాయం క్రింద జిల్లాకు వచ్చిన 10వేల759దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, పంచాయతి కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది దరఖాస్తుదారులు ఫీల్డ్ లేవల్‌లో కుల వృత్తి చేస్తున్నారా లేదా పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, సదరు వివరాలను పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ప్రదర్శించాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి 6వేల 797మంది అర్హులను గుర్తించడం జరిగిందని, వీరి వివరాలను ఆల్‌లైన్‌లో నమోదు చేయాలని, పెండింగ్ దరఖాస్తులను సైతం త్వరితగతిన పరిశీలించాలని, ప్రతి నెలా 15తేదీలో ప్రజాప్రతినిధుల సమక్షంలో అర్హులకు లబ్ది చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా బీసీ సంక్షేమాధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఠాణా దివస్

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




ఇల్లంతకుంట జూలై 4 ( మనం న్యూస్ ): ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుండి 56 అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వెను వెంటనే అధికారులకు ఆదేశాలు అందజేయడం జరిగిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున 'ఠాణా దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలకు పోలీస్ లపై నమ్మకం కలిగేలా,దివ్యాంగులు, వృద్ధులు ,దూరప్రాంతల నుండి తన కార్యాలయనికి రాలేని వారి వద్దకే పోలీస్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో 'ఠాణా దివస్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ పోగ్రామ్స్ నిర్వహిస్తు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకం అవుతూ గ్రామాలలో శాంతి భద్రతను పరిరక్షణకై కృషి చేస్తున్నామని మిగతా 2లో..

## హుజురాబాద్ డిపోకు

# అవార్డుల పంట



4 లో

## త్వరలో మన ఊరు మన బడి రెండో దశ పనులు

### రాష్ట్ర సమగ్ర శిక్షణ సంయుక్త సంచాలకులు రాజీవ్



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 4 (మనంన్యూస్): రాష్ట్రంలోని అన్ని కెజిబివిలు, ఆదర్శ పాఠశాలలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో త్వరలోనే రెండో దశ మన ఊరు మన బడి పనులను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర సమగ్ర శిక్ష సంయుక్త సంచాలకులు పి.రాజీవ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మంగళవారం జరిగిన మండల విద్యాధికారులు,జిల్లాస్థాయి ప్రధాన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ మన ఊరు మనబడి మొదటి దశ పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యాశాఖలో సమగ్ర శిక్షణ ద్వారా నియామకాలు జరుగుతున్న సందర్భంగా ధృవపత్రాల పరిశీలన ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎసిజి ఉదయబాబు, కో-ఆర్డినేటర్లు ఆర్.సుభాష్, ఎం.భరత్‌కుమార్, సత్తయ్య, జంబోజు అబిద్ అలీ, మండల విద్యాధికారులు, జిల్లాలోని ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఠాణా దివస్

మొదటి పేజీ తరువాయి..

అన్నారు.ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి వారి సమస్యలని అడిగి తెలుసుకుని అట్టి సమస్యల పరిష్కారం కోసం అధి కారులను ఆదేశించడం జరిగిందని అన్నారు.భూ తగాధాలలో క్రిమినల్ సమస్య ఉన్న ఫిర్యాదులలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అధికారు లను ఆదేశించామని తెలిపారు.,సివిల్ సమస్యకు సంబంధించిన పిర్యా దులను కోర్టు లో పరిష్కరించుకోవాలని దానికోసం లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పిస్తాం అన్నారు.ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు మేము పరిష్కరిస్తామని డబ్బులు వసూలు చేసే వారిపై మాకు ఫిర్యాదులు వస్తే చట్టపరపైన చర్యలు తీసుకుంటామని అన్నారు.శాంతి భద్రతలను కాపాడటానికి పోలీస్ శాఖ సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తుదని,శాంతి భద్రతల కు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తప్పవని,శాంతి భద్రతలను పరిరక్షించడంలో జిల్లా పోలీస్ శాఖకీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ ఉపేందర్, ఎస్.ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో దోబీ సేవలు కల్పించడం హర్షణీయం

### పట్టణ రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్

మంచిర్యాల, జులై 4 (మనం న్యూస్): ప్రభుత్వం లోని పలు శాఖల్లో రజకులు వృత్తి చేసుకునేలా వెసులుబాటును రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పించడం రజక జాతి హర్షించ దగ్గ విషయమని మంచిర్యాల పట్టణ రజక సంఘం అధ్యక్షులు పారుపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్త కొండ పోశం అన్నారు. మంగళవారం స్టానిక ఆర్అండ్‌బి అథితి గృహ ఆవరణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రజక సొసైటీలకె ప్రభుత్వ సంస్థల్లో సేవలు కొనసాగించే విధంగా జీవో జారీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు రజకులను చిన్న చూపు చుశాయన్నారు. ఇక నుంచి ప్రభుత్వ సంస్థలైన దేవాదాయ,ఆర్ అండ్ బి,పోలీస్,క్రీడా హాస్టల్లు,వసతి గృహాలు,తెలంగాణ వైద్య విధాన పరిషత్,డి ఎం ఈ,డి హెచ్ ఏ,గురుకులాలు తదితర వాటిలో రజక సొసైటీలకె కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి నస్పూరి పోశం,ఉపాధ్యాక్షులు పోచంపెల్లి ధర్మయ్య,నిమ్మ రాజుల కుమార్,నల్లూరి మల్లయ్య,ముఖ్య సలహాదారు,మీడియా ప్రతినిధి



నేరెళ్ల రమేశ్,జాయింట్ కార్యదర్శి సురేష్, డైరెక్టర్లు జంగపెల్లి సతీశ్,ఏధుల్ల రాజం,లచ్చన్న,పున్నమ్ సమ్మయ్య, సల్వాద్రీ పున్నమ్ మధు రజకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ట్రెజరీ, ఎన్జీవోల సమావేశం

కరీంనగర్, జులై 4 (మనం న్యూస్): ఉమ్మడి కరీంనగర్ జిల్లా ట్రెజరీ, ఎన్జీఓ ఉద్యోగుల సమావేశం ట్రెజరీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొండయ్య ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజ్, టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. సమావేశంలో ట్రెజరి ఉద్యోగులు తమ సమస్యలను తెలిపి పరిష్కరించే విధంగా కృషి చేయాల ని కోరారు. అనంతరం టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ డానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుం దన్నారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు మామిళ్ళ రాజేందర్, మారం జగదీ శ్వర్‌లు ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి నిరంతరం ఉద్యోగుల సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అతి త్వరలోనే ఉద్యోగుల సమస్యలన్నీ టిఎన్జిఓ ల రాష్ట్ర నాయకుల సారధ్యంలోనే పరిష్కరామవుతాయన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టిఎన్జిఓ జిల్లా కార్యవర్గాన్ని ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, ఏటి ఓ రాజయ్య, ఎస్‌టిఓ జరీ, ఉమ్మడి కరీంనగర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి కిరణ్ కుమార్, రాగి శ్రీనివాస్ ,రజేష్ ,భరద్వాజ్ ,నేరెళ్ల కిషన్ ,కొండయ్య, రంజిత్ ,శ్రీధర్, ట్రెజరీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రజాదరణ చూసి బిజెపి, బిఆర్‌ఎస్‌ల పీఠాలు కదులుతున్నాయి

### రఘునందన్‌రావు ఆరోపణలపై బండి సమాధానమివ్వాలి

### కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి

కరీంనగర్, జులై 4 (మనం న్యూస్): ఖమ్మం జనగర్జన సభ ద్వారా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకున్న ప్రజాదరణ చూసి బిఆర్ఎస్, బిజెపి నాయకుల పీఠాలు కదులుతున్నాయని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేశా చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి జంకుతున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు అర్థం కాని రీతిలో వ్యవహరిస్తూ, ఇష్టారీతిన వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పుస్తెలమ్మి ఎన్నికల్లో పోటీ చేసానని చెప్పిన బండి సంజయ్, వంద కోట్లు ఎలా సంపాదించారని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్న మాటలకు బండి సంజయ్ కుమార్ సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, బిజెపిల పాలనలో ఆయా పార్టీల నాయకులు అక్రమాలు, అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారనడానికి రఘునందన్ రావు వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. కేవలం కాంగ్రెస్ వల్లనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకం ప్రజల్లో నెలకొందన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పరిచేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వృద్ధాప్య పింఛన్లు నెలకు నాలుగువేలు చొప్పున ఇస్తామని కాంగ్రెస్ ప్రకటిస్తే, అది సాధ్యం కాదని అంటున్న బిఆర్ఎస్ నాయకులకు కోట్ల రూపాయలు కమీషన్ల పేరు మీద దండు కోవడం మాత్రమే తెలుసని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతున్నామని రాజస్తాన్ లో అయిదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, కర్ణాటకలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో రైతులకు పండించిన పంటపై క్వింటాలుకు అయిదువందల చొప్పున బోనస్‌లు



మొదలుకొని ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. తెలంగాణాలో కూడా నాలుగువేల రూపాయల వృద్ధాప్య పింఛన్ల తో పాటు అయిదువందల కే గ్యాస్ సిలిండర్, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థినులకు ఎలక్రిక్ స్కూటర్లు, ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి అయిదు లక్షల రూపాయలు, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఇలా ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చుతామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ అఖిల్, కుర్ర పోచయ్య, సయ్యద్ ఖమ్రొరొద్దిన్, దన్న సింగ్, ముక్క భాస్కర్, మెతుకు కాంతయ్య, షబానా మహమ్మద్, ఊరడి లత, పోరండ్ల రమేష్, ఎండి.చాంద్, షేక్ శేహెన్షా, బాలబద్రి శంకర్, జీడి రమేష్, మామిడి సత్యనారాయణ రెడ్డి, రాజ్ కుమార్, మహమ్మద్ బారి, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు దేశానికి వెన్నుముక

మెట్ పల్లి ,జులై4( మనం న్యూస్ ): జర్నలిస్టులు దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళని పట్టణంలోని జర్నలిస్టులకు కొమిరెడ్డి కుటుంబం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి రామ్ చందర్, కరమ్ చంద్, విజయ్ ఆజాద్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు ఆగ సురేష్,గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్ లతో పాటు కార్యవర్గాన్ని కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి రాం చందర్, కరమ్ చంద్, విజయ్ ఆజాద్ లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళని జర్నలిస్ట్ ల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే దివంగత నేత కొమిరెడ్డి రాములు పోరాటం చేసే వాడ న్నారు. జర్నలిజం చదివిన వ్యక్తిగా ఆయనకు జర్నలిస్టుల పైన అమితమైన ప్రేమ ఉండేదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకున్న ఆయన వారసులుగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే దివంగత నేత కొమిరెడ్డి రాములు కు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు భూరం సంజీవ్, మ్యాకల శివ, ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీమ్, జంగం



విజయ్, తరి రాజశేఖర్, అలలా రాజేష్, ఓంకారి శ్రీనివాస్, మదస్తు రాజేష్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, మసూద్, హేమాద్, పింజరీ శివ కుమార్, బొల్లాం రాజు, కలిమ్, సజెబ్, మహ్మద్ సభియొద్దిన్,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం



మానకొండూర్, జులై 04 (మనం న్యూస్): మానకొండూర్ మండలంలోని గట్టుదుద్దనపల్లి, శంషాబాద్, వన్నారం, పచ్చునూర్, ఊటూర్ గ్రామాలలో బిజెపి మానకొండూర్ నియోజకవర్గం ఇన్చార్జి గడ్డం నాగరాజు మరియు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక విస్తారక్ వెంకటేష్ , మరియు లక్ష్మణ్ చౌహన్ పర్యటిస్తూ బూత్ పరిశీలన నిర్వహించారు.మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఇంటింటికి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంది రాజిరెడ్డి, వన్నారం ఉపసర్పంచ్ బుద్ధుల తిరుపతి, నాయకులు పాండ్రాల శ్రీనివాస్, పెంచాల సాగర్ రావు, పెంచాల శ్రీనివాస్, బాకర కుమారస్వామి, పిట్టల సదానందం, పుసాల బోస్, జిల్లెల్ల మల్లేశం, పిన్నింటి రాజేందర్ రెడ్డి, ఉయ్యాల శశిధర, కూరాకుల రాజు, అరుణ్, మచ్చ రవీందర్, తోకల శ్రీనివాస్ రెడ్డి, గంగాదేవి శ్రీనివాస్, మద్దెల నరేష్ ,బోల్లబత్తుల శ్రీనివాస్, సింగారపు రాకేష్, నవీన్ పాల్గొన్నారు.

## కార్మికులకు లాభాల వాటా వెంటనే ప్రకటించాలి

### ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ

రామకృష్ణాపూర్,జూలై 04 (మనం న్యూస్): ఆర్కే1ఏ గని పైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో రామకృష్ణాపూర్ బ్రాంచి సెక్రటరీ ఎం డీ అక్బర్ అలీ మాట్లాడుతూ కార్మికులకు లాభాల వాటావెంటనే ప్రకటించాలని,11వ వేజ్ బోర్డ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.11వ వెజ్ బోర్డులో పెరిగిన జీతాలలోఇన్కమ్ టాక్స్ ఎక్కువ కట్ అవుతుందని వెంటనే గుర్తింపు సంఘం,రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారులకు ఇన్కమ్ టాక్స్ పై పెరెక్స్ ఎలాగైతే ఇస్తున్నారో కార్మికులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు సిద్ధం బాబు,ఆర్కే1ఏ పిట్ సెక్రటరీ సురమల వినయ్ కుమార్,కమిటీ సభ్యులు సుంకర గట్టయ్య, సిహెచ్ రమేష్,కొత్తగిరి ప్రసాద్,శ్రీనివాస్, గాజులు రాయమల్లు,బొంకూరు సురేష్ తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి



కొత్తపల్లి, జులై 4 (మనం న్యూస్)ః తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డికొమురయ్య 77వ వర్ధంతి కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రుద్రరాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిదని, తెలంగాణ యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కౌన్సిలర్లు వాసాల రమేష్ గండు రాంబాబు చింతల సత్యనారాయణ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు జేరిపోతుల శ్రీకాంత్, స్వర్గం నరసయ్య, గుండాల రమేష్, కట్ల సుధాకర్ కో ఆప్షన్ నెంబర్లు ఫక్రుద్దీన్, చిట్టి పెల్లి ప్రభాకర్, కురుమ సంఘం అధ్యక్షుడు పెద్ది బీరయ్య, కురుమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## బండి రాజీనామా ఎఫెక్ట్...

### నగర బిజెపి పశ్చిమ జోన్ నాయకుల రాజీనామా



కరీంనగర్, జులై 4 (మనం న్యూస్)ః కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ పదవికి రాజీనామా చేయడంతో కినుక వహించిన నగర పశ్చిమ జోన్ నాయకులు రాజీనామా బాట పట్టారు. నగర బిజెపి పశ్చిమజోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి రమేష్, 37వ బూత్ జోన్ అధ్యక్షులు ఈరెడ్డి తిరుమల్ రెడ్డి తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజీనామా లేఖలను బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి పంపించారు.

## పేదలకు సహాయం అందించిన వాసుదేవ హాస్పిటల్ అధినేత శ్రీనివాస్



కరీంనగర్, జులై 4 (మనం న్యూస్)ః పేదలకు సహాయం అందించడంలో ఎప్పుడూ ముందుండే వాసుదేవ హాస్పిటల్ అధినేత, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మంగళవారం నిరుపేదలకు మంగళవారం కిచెన్ వేర్‌లు అందించారు. పేదవారి జీవన ప్రమాణాలు మెరుగు పర్చే ఉద్దేశ్యంతో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేదలకు ఐదు ప్రెషర్ కుక్కర్ లు, గ్యాస్ స్టవ్ లు, ఆర్వో డొమెస్టిక్ వాటర్ ప్యూరిఫయర్‌లను అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ గవర్నర్ డాక్టర్ గాలిపెల్లి నాగేశ్వర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఈద కుమారస్వామి, గాలిపెల్లి నాగేశ్వర్, ఎలగందుల సౌమ్య శ్రీదేవి, చీకోటి శ్రీనివాస్ గాంధీ, చెరిమల వెంకటేశ్వర్లు, సాగర్ రెడ్డి, వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత నోట్ బుక్కుల పంపిణీ



చిగురుమామిడి,జులై04 (మనం న్యూస్): చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాదేశిక సభ్యుల పోరం అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు రాయడానికి- చదువుకోవడానికి ప్రభుత్వం ఉచితంగా రెండు జతల యూనిఫామ్,పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. విధ్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువాలని సూచించారు .ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు కానుగంటి రాజమౌళి , ఉపాధ్యాయులు జ్యోత్స్న, గోవర్ధన్, శంకరమ్మ, శంకర్, ప్రతిమ అయిలయ్య, ప్రతిమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



రామకృష్ణాపూర్,జూలై 04 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ లో బిజెపి బూత్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అద్యక్షులు మహంకళి శ్రీనివాస్,విస్తారక్ యాదగిరి,బిజెపి ఐటి సెల్ సోషల్ మీడియా మండల అద్యక్షులు మాట్లాడుతూ నరేంద్రమోదీ 9 సంవత్సరాల సేవ సుపరిపాలన పేదల సంక్షేమం అభివృద్ధి గురించి కార్యకర్తలకు వివరించారు. తెలంగాణ లో బిజెపి గెలుపే లక్షంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ప్రతిరోజూ ప్రజలకు మోదీ సుపరిపాలన గురించి సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని అన్నారు.భారతీయ జనతా పార్టీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి కార్యాలయం నుండి రామాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ఆరుముళ్ల పోశం,ఐటి సెల్ సోషల్ మీడియా మండల ఇంచార్జి వేముల అశోక్,పట్టణ ప్రదాన కార్యదర్శి ఎల్పుల సత్యనారాయణ,సీనియర్ నాయకులు దండు రాజేందర్,ముద్దసాని శ్రీనివాస్,వీరమల్ల పాలరాజు,వైద్య శ్రీనివాస్, బంగారి ప్రసాద్,ఓరికంటి సాయి,శ్యాం,బద్రి సతీష్,మహిళా మోర్చా పట్టణ అద్యక్షురాలు మేదరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



తిమ్మాపూర్, జులై 4 (మనం న్యూస్): రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో అవినీతి పాలన సాగిస్తోన్న బిఆర్ఎస్ పార్టీ ని గద్దె దించి, బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పిలుపునిచ్చారు. మహా జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మక్తపెల్లి లో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాల్లోని బూత్ కమిటీ కార్యకర్తలు ఆయా బూత్ ల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏమైనా సమస్య లుంటే సహకరించాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై బూత్ ల వారిగా ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఏదైనా ఒక రోజులో విధిగా అంగన్వాడి కేంద్రంను పరిశీలించాలని తెలిపారు. రాష్ట్ర పార్టీ సూచిస్తున్న వివిధ కార్యక్రమాలను తప్పకుండా గ్రామాల్లో నిర్వహించాలని కోరారు. బిజెపి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లోని బూత్ ల వారిగా పార్టీ పటిష్టత కోసం సమిష్టి నిర్ణయాలతో కార్యక్రమాలను రూపొందించుకుందామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ని గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. తమిళనాడు నుండి వచ్చిన అల్పకాలిక విస్తారక్ సి. లక్ష్మణన్ రాం మాట్లాడుతూ..జాతీయ పార్టీ సూచించిన మేరకు మండలంలోని గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలతో మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు. మండల పార్టీ పక్షాన తమిళనాడు అల్పకాలిక విస్తారక్ ను శాలు వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఉపాధ్యక్షులు పబ్బ తిరు పతి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు చింతం శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి,బొడ్డు అశోక్, రేగుల శ్రీనివాస్, రేగూరి సుగుణాకర్, పుట్ట ఓంకార్, మామిడి రాజు, కొత్త సూర్య శేఖర్ రెడ్డి, చందు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఎబివిపి ధర్నా



కరీంనగర్ కలెక్టరేట్, జులై 4 (మనం న్యూస్): విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు మల్యాల రాకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు అనుగుణంగా సీట్ల కేటా యింపు జరగాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడి పది సంవత్స రాలు గడుస్తున్నా పాఠశాల విద్య నుంచి మొదలుకొని యూనివర్సిటీ స్థాయి వరకు పూర్తిగా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసిందని ఆరోపిం చారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని పరిస్థితి తెలంగాణ వ్యాప్తంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8వేల624 ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి విష్ణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు, వేణు, జోనల్ ఇన్చార్జులు నితీష్, శ్రీ వర్ధన్, సాయి ప్రసాద్,అజిత్ నగర కార్యకర్తలు సిద్ధు,సాయి తేజ ,కైఫ్,రేవంత్, సందర్శ్, పూర్ణ, వెంకటేష్, శ్రీనివాస్, వెంకటసాయి, పవన్, సందీప్, సాయి కృష్ణ, సమీత్ రెడ్డి, అనూష, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ డిపోకు అవార్డుల పంట



హుజురాబాద్ రూరల్, జులై 4 (మనం న్యూస్): టిస్ఆర్టీసీ హుజురాబాద్ డిపోకు రాష్ట్ర స్థాయిలో అవార్డు లు లభించాయి. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ టిమ్ డ్రైవర్ గా రవిందర్, ఉత్తమ డ్రైవింగ్ శిక్షకుడిగా బాపు రెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే దసరా ఛాలెంజ్ లో భాగంగా అత్యధిక ఆదాయం సాధించినందుకు హుజురాబాద్ డిపో మేనేజర్ పి.అర్పితకు ప్రత్యేక బహుమతి లభించగా, ఉత్తమ టిమ్ డ్రైవర్ గా బి.వెంకటయ్య, కండక్టర్ గా ఎన్.సురేఖ ఎన్నికయ్యారు. సంక్రాంతి ఛాలెంజ్ లో భాగంగా ఉత్తమ డ్రైవర్ గా సిహెచ్.రవిందర్, ఉత్తమ కండక్టర్ గా టి.విజయలు ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ విసి.సజ్జనార్ చేతుల మీదుగా ఉద్యోగులు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆవార్డులు అందుకున్న ఉద్యోగులను కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత, డిపోమేనేజర్ అర్పిత, ఎస్టీఐ మురళి, డిపో అధికారులు, సహోద్యోగులు అభినందించారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి



చొప్పదండి, జులై 4 (మనం న్యూస్): తెలంగాణా రైతంగా సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి కార్యక్రమాన్ని చొప్పదండి కుర్మ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డుతూ దొడ్డి కొమురయ్య వర్ధంతి, జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలని, ఆయన విగ్రహాన్ని ట్యాంకు బండ్ పై ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు గుంటి మల్లయ్య, భైర తిరుపతి, రాజన్నల శంకర్, గుంటి రాజమల్లు, భైర వీరేషం, దాసరి గొండ రవి, 8వార్డ్ కౌన్సిలర్ రాజన్నల రాజు, కురుమ యువ చైతన్య సమితి నాయకులు రాజన్నల తిరుపతి, భైర కనుక య్య, నిట్టు శ్రీనివాస్, జిట్ట కుమార్, కుల యువకులు నిట్టు సాగర్, రాజన్నల వంశీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బిఐ క్విజ్ పోటీల్లో చెల్పూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ



హుజురాబాద్ రూరల్, జులై 4 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ధన్గర్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఫైనాన్సియల్ లీటరసీ క్విజ్ పోటీల్లో చెల్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఎం.ఆత్రేయ, ఎం.మేరీయాంజెల్‌లు జిల్లాస్థాయిలో రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సోగాల అంజయ్య, ఎస్ఎంసి చైర్ పర్సన్ రజిత, ఉపాధ్యాయులు అభినందించారు.

## సమస్యలు పరిష్కరించాలని టిపిఆర్‌పిఎ ధర్నా



హుజురాబాద్ రూరల్, జులై 4 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం హుజూరాబాద్ సబ్ ట్రెజరీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ చెల్లించేలా చూడాలని, గత పిఆర్‌సి కాల పరిమితి ముగిసినందున రెండవ పిఆర్‌సిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి ఇహెచ్ఎస్ స్కీమ్ కింద పెన్షనర్లకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్నారు. గత పిఆర్‌సి సిఫారసు ప్రకారం 20 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకు పూర్తి పెన్షన్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ హుజూరాబాద్ యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివరాత్రి ఈశ్వరయ్య, చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బొంగొని వెంకటయ్య, శనిగరం నరేందర్, ఖ్రి మునీరుద్దీన్, జి.రామకృష్ణ, మండల బాధ్యులు జి.బుచ్చిరాజం, జి.గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలి



హుజురాబాద్ రూరల్, జులై 4 (మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గంలోని శిథిలావస్థలో ఉన్న బిసి బాలుర, బాలికల హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ హరిసింగ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబో యిన రాముయాదవ్ మాట్లాడుతూ హుజురాబాద్‌లో ని బిసి బాలుర, బాలికల హాస్టల్లు కొనసాగుతోన్న ప్రైవేటు భవ నాలు శిథిలావస్థలో ఉండి ప్రమాదకరంగా పరిణమించాయ న్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు అందించాల్సిన హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఉత్పత్తి లక్ష్య సాధనలో మూడు నెలలే కీలకం

## - రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

## - వర్షాలవల్ల ఉత్పత్తి కుంటు పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోండి

## : సింగరేణి సి అండ్ ఎండి ఎన్.శ్రీధర్




మంచిర్యాల, జులై 4 (మనం న్యూస్)ః ఉత్పత్తి లక్ష్యాల్లో మూడు నెలలే కీలకమని, దీనిని దృష్టిలో పెట్టుకొని రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగాలని సింగరేణి సి అండ్ ఎండి శ్రీధర్ దిశా నిర్దేశం చేశారు. సింగరేణి కాలరీస్ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 75 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటే ఈ మూడు నెలలు అతికీలకమని, వర్షాకాలంలో ఉపరితల గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలను ఇప్పటి నుండే చేపట్టాలని అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. ఈ మూడు నెలల్లో రోజుకు 2 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. గత ఏడాది చరిత్రలో ఎన్నడూ లేనంతగా భారీ వర్షాలు కురవడం వల్ల రెండో త్రైమాసికంలో అతి తక్కువ బొగ్గు ఉత్పత్తి జరిగిందని.ఈ ఏడాది జులైలో కొంత వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఉత్పత్తి సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినప్పటికీ ఓపెన్ కాస్ట్ గనుల్లో నీటి నిల్వ వల్ల బొగ్గు ఉత్పత్తికికు ఆటకం కలగకుండా ఉండేందుకు ఇప్పటి నుండే భారీ పంపులను గనుల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటకు తోడిపోయాలని పిలుపునిచ్చారు. అలాగే వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో రవాణాకు ఆటకం లేకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్ట పరుస్తూ నిర్వహించాలన్నారు.భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తిపై వర్షాల ప్రభావం ఉండదు కనుక ఎక్కువ ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు నుంచి రోజుకు సగటున 7 వేల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆయన ఆదేశించారు. పలు ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించిన ఓవర్ బర్డెన్ కాంట్రాక్టులను ఇప్పటికే పూర్తి చేశామని, ఏరియాలో జనరల్ మేనేజర్లు నిర్దేశిత లక్ష్యాల మేరకు ఓవర్ బర్డెన్ ను తొలగించేందుకు ఏజెన్సీల పనితీరును పర్యవేక్షించాలన్నారు. రానున్న వర్షాకాలంలో రోజుకు సగటున కనీసం 14.67 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలని స్పష్టం చేశారు. జులై నెలలో రోజువారీగా వివిధ ఏరియాలోసాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి ,బొగ్గు రవాణా లక్ష్యాలను ఆయన నిర్దేశించారు. కొత్తగూడెం ఏరియా రోజుకు 41 వేల టన్నుల బొగ్గు రవాణా జరపాలని మణుగూరు ఏరియా 40 వేల టన్నులు రామగుండం-2 ఏరియా 24 వేల టన్నులు, శ్రీరాంపూర్ ఏరియా 19 వేల టన్నులు, రామగుండం 3ఏరియా 14,500 టన్నులు, బెల్లంపల్లి 14 వేల టన్నులు, మందమర్రి 12 వేల టన్నులు, రామగుండం 1 ఏరియా 11,500 టన్నులు, భూపాలపల్లి 10 వేల టన్నులు, ఇల్లందు ఏరియా 9 వేల టన్నులు సాధించాలని ఆయన నిర్దేశించారు.మొదటి త్రైమాసికం లో లక్ష్యాలు సాధించిన సింగరేణి ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికం అనగా ఏప్రిల్ నుండి జూన్ వరకు సింగరేణి సంస్థ తాను నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించింది. ఈ కాలానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 167 లక్షల టన్నులుగా నిర్దేశించగా దీనిని అధిగమించి 171 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 102% తో ముందంజలో ఉంది. బొగ్గు రవాణా లక్ష్యం 166 లక్షల టన్నులు కాగా దీనిని అధిగమించి 180 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి 9 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓవర్ బర్డన్ తొలగింపు లక్ష్యం 117.6 లక్షల క్యూబిక్ మీటర్లు కాగా దీనిని అధిగమించి 118.3 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి ముందంజలో ఉంది.గత ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినట్లయితే ఈ మొదటి త్రై మాసికంలో బొగ్గు ఉత్పత్తిలో 1.09 శాతం వృద్ధిని, బొగ్గు రవాణాలో 4.47 శాతం వృద్ధిని, ఓవర్ బర్డెన్ తొలగింపులో 8.91% వృద్ధిని సింగరేణి సంస్థ నమోదు చేసింది. ఇదే ఒరవడితో ఈ ఏడాది కూడా నిర్దేశిత లక్ష్యాలు సాధిస్తూ ముందుకు పోవాలని, వార్షిక ఉత్పత్తి లక్ష్యం 750 లక్షల టన్నుల ను అధిగమించాలని శ్రీధర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఫైనాన్స్, పర్సనల్) ఎన్.బలరామ్, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్ వి కే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ (మైనింగ్) డి ఎన్ ప్రసాద్, అడ్వైజర్ (ఫారెస్ట్రీ) సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) జె.అల్విన్, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం.సురేష్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) కె.సూర్యనారాయణ, జనరల్ మేనేజర్( సీపీపీ) జక్కం రమేష్, జనరల్ మేనేజర్ (మెటీరియల్ ప్రొక్యూర్మెంట్) మల్లెల సుబ్బారావు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

---

## యువకుల నిండు ప్రాణాలను బలిగొన్న ఇసుక ట్రాక్టర్

### ముగ్గురు యువకుల దుర్మరణం



తిమ్మాపూర్, జులై 4 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట బ్రిడ్జి సమీపంలోని రాజీవ్ రహదారిపై బైక్‌ను ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. బైక్ పై వెళుతున్న ముగ్గురు యువకులను వెనుక నుంచి వేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఒక యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు యువకులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పోలీసుల కథనం మేరకు... సోమవారం రాత్రి కరీంనగర్ వైపు వస్తోన్న ఎపి 15 బిఎన్ అనే నంబరు గల ఇసుక ట్రాక్టర్ అతి వేగంగా వచ్చి అదే వైపు వెళుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన గుడ్డిపల్లి అరవింద్(25), శివరాత్రి సంపత్(19), శివరాత్రి అంజి (25)లు ప్రయాణిస్తోన్న పల్సర్ బైక్‌ను వెనుక వైపు నుంచి ఢీకొంది. ఈ ఘటనలో అరవింద్ అక్కడికక్కడే మృత్యువాతపడగా, సంపత్, అంజిలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించారు. ఈ ప్రమాద ఘటనపై మృతుడు శివరాత్రి సంపత్ తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపారు.



---




## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మహిళ, ముగ్గురు బాలికలను రక్షించిన లేక్ పోలీసులు

కరీంనగర్ క్రైం, జులై 4 (మనం న్యూస్)ః దిగువ మానేరు జలాశయంలో మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఒక మహిళ, ముగ్గురు మైనర్ బాలికలను లేక్ పోలీసులు రక్షించారు. వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ మండలంలోని బావుపేట గ్రామానికి చెందిన సంపంగి కవిత (28) ఆమె ముగ్గురు మైనర్ పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడేందుకు డ్యాం నీటిలోకి దిగింది. అదే సమయంలో గస్తీలో ఉన్న లేక్ పోలీసులు గుర్తించి, వెంటనే వారి వద్దకు వెళ్లి నిలువరించారు. ఈ సందర్భంగా వారిని విచారించగా కుటుంబ ఇబ్బందుల కారణంగా ఆత్మ హత్యకు ప్రయత్నించినట్లు తెలిపారు. లేక్ అవుట్ పోస్ట్ ఆర్ఎస్ఐ సురేష్ సదరు మహిళ, మైనర్ పిల్లలకు కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా మహిళ, ముగ్గురు మైనర్ బాలికలను రక్షించిన లేక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేష్, హోంగార్డు ఆంజనేయులుకు పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు రివార్డు ప్రకటించారు.

---

## ఇంజనీరింగ్ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

### బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ రవి గౌడ్



సిరిసిల్ల టౌన్, జులై 4 (మనం న్యూస్)ః ర్యాంక్ తో సంబంధం లేకుండా బిసి ఇంజనీరింగ్ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జీ ఇల్లందుల ప్రకాష్ అధ్వర్యంలో బిసి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యకు పదివేల ర్యాంక్ నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలన్నారు. నిరుపేద బిసి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం చేసేందుకే ఈ నిబంధన విధించారని ఆరోపించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు నవీన్ కుమార్, మట్టే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జులై 04(మనం ప్రతినిధి): తెలంగాణలో రైతులపై జరిగిన అకృత్యాలను ఎదురించి పోరాడి అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొముర‌య్య అని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం బీసీ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో రైతులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. దొడ్డి కొమురయ్య మరణంతో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ విప్లవంగా మారిందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, కురుమ సంఘ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయాలు

### పట్టుకున్న ఏబీవీపీ నేతలు



పెద్దపల్లి, జులై 04(మనం ప్రతినిధి): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలను ఏబీవీపీ నేతలు మంగళవారం పట్టుకున్నారు. అనంతరం విద్యాధికారులకు ఫిర్యాదు చేయడంతో పుస్తకాలను సీజ్ చేశారు. అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా బుక్‌స్టాల్ పేరుతో పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ విక్రయిస్తున్నారని ఆరోపించారు. ధనార్జనే ధ్యేయంగా విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నా ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కీసర మనిషా, వేల్పుల నాగచంద్ర, జిల్లా హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్,జిల్లా ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ సందనవేన ఓమేష్, అరవింద్, జగ్గంపల్లి అభి, శ్రీనివాస్, తదితరులున్నారు.



# విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

### టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

### ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలి

### కలెక్టరేట్ ముట్టడించిన ఏబీవీపీ విద్యార్థులు

పెద్దపల్లి, జులై 04(మనం ప్రతినిధి): ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏబీవీపీ నేతలు మంగళవారం మహాధర్నా చేపట్టారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.5వేల మూడువందల కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో బోధన, బోధనేతర ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రపంచవ్యాప్త విద్యార్థులను ఆకర్శించేటంతటి నాణ్యత కలిగిన విద్యాసంస్థలుగా మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలను, విశ్వవిద్యాలయాలను తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్రంలో మూసివేసిన 8624 ప్రభుత్వ పాఠశాలలను పునఃప్రారంభించి, ప్రభుత్వ విద్యను పటిష్ట పర్చాలని ప్రభుత్వానికి సూచించారు. ఫీజుల





నియంత్రణ చట్టం చేసి, ఫీజుల దోపిడీలను అరికట్టాలని, విద్యతో వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను నిషేదించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీలో 75శాతంకుపైగా ఖాళీగా ఉన్న అధ్యాపక, ఆధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలని, అధిక నిధులు కేటాయించి పరిశోధనలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలని కోరారు. ప్రైవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్లు కల్పిస్తూ, అధిక ఫీజులను నియంత్రించి, అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ యూనివర్సిటీ భూములు, ప్రభుత్వ విద్యాసంస్థల భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. సంక్షేమ, గురుకుల వసతి గృహాలకు, ప్రభుత్వ విద్యా సంస్థలకు పక్కా భవనాలను నిర్మించి, మెరుగైన మౌళిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 191లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను యుద్ధప్రాతిపదికన భర్తీచేసి, టీ.ఎస్.పిఎస్.సిని ప్రక్షాళన చేస్తూ, పటిష్టపరిచి జాబ్ క్యాలెండర్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ నిందితులన కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినితి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పుల నాగచంద్ర, కీసరి మనిషా, జిల్లా హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, జిల్లా ఎస్ ఎఫ్ఎస్ కన్వీనర్ సందనవేణి ఓమేష్, జిల్లా కన్వీనర్ రిషి, నాయకులు అరవింద్, అభి, రాకేష్, శ్రీనివాస్, ఉదయ్, పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు



ధర్మపురి,జూలై 04 మనం న్యూస్ ః మండల కేంద్రాల్లోని ఆటో డ్రైవర్లకు మంగళవారం రోజున సిఐ రమణమూర్తి ఎస్సై దాత్తాత్రి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు తీసుకోవాల్సిన నియమ నిబంధనలు అతిక్రమించవద్దని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎక్కడపడితే అక్కడ ఆటోలు నిలవడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రమణమూర్తి,ఎస్ఐ పి దత్తాత్రే,పోలీస్ సిబ్బంది ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆటో యూనియన్ అధ్యక్షులు గాడిచర్ల తిరుపతి,డ్రైవర్లు,ఆటో ఓనర్లు పాల్గొన్నారు.

## గంగారం గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్,జూలై 04 మనం న్యూస్ ః కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామశివారులో సోమవారం రాత్రి పెగడపల్లి గ్రామానికి చెందిన బసవపత్రి సంతోష్)30) అను యువకుడు కాల్వశ్రీరాంపూర్ నుండి పెగడపల్లి గ్రామానికి చెందిన బసవపత్రి సంతోష్(30) అను యువకుడు కాల్వశ్రీరాంపూర్ నుండి పెగడపల్లి వెళ్లుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలో పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఉదయం కూలీ పనికి వెళ్లేవారు చూసి స్థానిక సర్పంచ్‌కు తెలుపగా స్థానిక పోలీసులకు





సమాచారం ఇవ్వగ హుటాహుటిన సంఘటన స్థానం చేరుకొని పెగడపల్లి వాసిగా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు తెలిపి శవ పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి తల్లిదండ్రులు,తమ్ముడు ఉన్నారు. సంతోష్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో గోల్డ్ అప్రైజెంట్గా పనిచేస్తున్నాడు. టిఆర్ఎస్ గ్రామయువత అధ్యక్షునిగా ఉంటూ ఇటు పార్టీకి అటు కార్యకర్తలకు మంచి సమన్వయంగా ఉండేవాడు.

## కీర్తి పురస్కార గ్రహీత డాక్టర్ ముదిగంటికి ఘన సన్మానం



రామడుగు జులై 4 (మనం న్యూస్ ): పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార డాక్టర్ ముదిగంటి సుధాకర్ రెడ్డి కి రామడుగు మండలం గోపాలరావు పేట లోనేడు వాయిస్ ఆఫ్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొక్కెర కుంట ప్యాక్స్ చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి స్థానిక సర్పంచ్ కర్రసత్య ప్రసన్న లు హాజరై పుష్పగుచ్ఛం హారం అందజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సత్య ప్రసన్న మాట్లాడుతూ జనములో ప్రశ్నించే తత్వం పెంపొందే విధంగా అభివృద్ధి దిశగా పయనించడానికి అనేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం పెంచే విధంగా కృషి చేస్తున్న ముదిగంటి అభినందనీయుడని అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా కీర్తి పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషమని ,తన సొంత గడ్డపై ముదిగంటిని సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.సందర్భంగా ముదిగంటి మాట్లాడుతూ ప్రతి పౌరుడు సామాజిక చైతన్యం కోసం ప్రశ్నించే తత్వమును పెంపొందించుకొని సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు . కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ప్రార్థన రేఖ ఎగ్రామల్లేశం వార్డ్ సభ్యురాలు నేరెళ్ల కవిత , విశ్రాంత ఉపాధ్యాయులు కర్ర రాజిరెడ్డి ,ముదిగంటి దామోదర్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి ,పి రమేష్, బి రమేష్ ,బి సాయిలు అనంతరెడ్డి కనకయ్య శ్యామ్ రావు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

రాజన్న సిరిసిల్ల, జులై 4 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అరుణ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. అతని పోరాటం ప్రజలందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో రైతులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమురయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య మరణంతో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ విప్లవంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరెట్ ఏఓ బి.గంగయ్య, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాఘవేందర్, లక్ష్మీ రాజం, సిపిఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు



మంచిర్యాల ,జులై 4 (మనం న్యూస్): కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మెట్ పల్లె గ్రామం లో గుడుంబా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం కన్నెపల్లి ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ నిర్మల, సిబ్బంది తో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ఎల్లాశేఖర్,బొక్కలాల శేఖర్,కడల సుధాకర్ ల ను అదుపులోకి తీసుకొని వారి నుండి సుమారు 6 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నామని వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ నరేష్ తెలిపారు.

# పిల్లలు ఇష్టపడిచదివితేనే ఉజ్వాల భవిష్యత్తు

### ఎంఈవో ఆరెపల్లి రాజయ్య

కాల్వశ్రీరాంపూర్,జూలై 04 మనం న్యూస్ : పాఠశాల పిల్లలు చదువు పట్ల మక్కువ పెంచుకోవాలని,ఇష్టపడి చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాల్వశ్రీరాంపూర్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వైపున గల ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి వై.రమేష్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టపడి చదువుకున్న బాల బాలికలు ఉన్నత స్థానంలో నిలుస్తారని,సమాజంలో వారికి మంచి గౌరం దక్కుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నేడు కార్పొరేట్ స్థాయి విద్యాబోధన జరుగుతోందని,తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి వై.రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలు అధిక సంఖ్యలో వివిధ పోటీ పరీక్షల్లో రాణిస్తున్నారని, భవిష్యత్తులో విద్యా,ఉద్యోగ అవకాశాలు వారికే ఎక్కువగా ఉంటాయన్నారు. అమ్మ బడిలాంటి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే పల్లె ప్రగతికి పట్టుకొమ్మలని,ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎల్లమ్మ గుడి వైపున గల ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించి,నాణ్యమైన ఉచిత విద్యను పొందాలన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎంఈవో ఆరెపల్లి రాజయ్య,జిల్లా ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న విషయం తెలిసిందే.అలాగే ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారిగా,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా యర్రా రమేష్,విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భాలను పురస్కరించుకోని పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయులు ఎడ్ల విజయలక్ష్మీ,కర్ర సమత,చెన్నూరి భారతిలు ఇరువురి అధికారులను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి యర్రా రమేష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య,ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి యర్రా రమేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఈర్ల సమ్మయ్య ,ఉపాధ్యాయునులు విజయలక్ష్మీ, సమత, భారతి, సౌజన్య, విద్యార్థినీ ,విద్యార్థులు, వంట సిబ్బంది దంతనపల్లి విజయ పలువురు పాల్గొన్నారు.



## పోచమ్మ బొడ్రాయికి విరాళం అందజేసిన ఎంపిటిసి



ధర్మారం,జూలై 04 మనం న్యూస్ : ధర్మారం మండల కేంద్రంలో 13 నుంచి 16 వరకు జరిగే పోచమ్మ బొడ్రాయి వేలంపు కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి 1 రాంబాబు వైస్ ఎంపీపీ మేడే తిరుపతి శేరీ 50,000 రూపాయలు సర్పంచ్ పుష్కరి జితేందర్‌రావు కి విరాళాలు అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ధర్మారంలో 15,16 సంవత్సరాల నుండి పోచమ్మ కార్యక్రమాలు జరగలేదు.పోచమ్మ గుడి పునరుద్ధరించి ఈ ఐదు రోజుల పండుగను ఘనంగా జరుపుకోవాలని సర్పంచ్ పుష్కరి జితేందర్‌రావు అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి 18 లక్షల నుండి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ధర్మారం గ్రామస్థులు,ఇతర పెద్దలు వ్యాపారస్థులు అందరు ఐక్యతగా వచ్చి 13 డేటు నుండి 16 వరకు జరిగే కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ధర్మారం ఎంపిటిసిలు రాంబాబు,తిరుపతి,కులసంఘ నాయకులు సుతారి రామన్న,యాదవ సంఘం నుండి రాజేశం,ముదిరాజ్ సంఘం తిరుపతి,నేతకాని సంఘం రాగుల మల్లేశం,మాల సంఘం,రెడ్డి సంఘం సామ సత్తిరెడ్డి,దేవి రాజారాం,అన్ని కుల సంఘాలు కలిసి విరాళాలు సేకరిస్తున్నరు.

## అభివృద్ధి ధ్యేయంగా 9 కోట్ల 32 లక్షలు మంజూరు



ధర్మపురి,జూలై 04 మనం న్యూస్ : ధర్మపురి శాసనసభ్యులు సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం రోజున ధర్మపురి క్యాంపు కార్యాలయంలో సుమారు తొమ్మిది కోట్ల 32 లక్షలతో కుల సంఘ భవనాలకు మంజూరు చేశారు. అనంతరం వివిధ కుల సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ 9 కోట్ల 32 లక్షల మంజూరు పై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు.

## పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం



కాల్వశ్రీరాంపూర్,జూలై 04 మనం న్యూస్ : మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మల్యాల జగ్గయ్యపల్లి గ్రామంలోని పలు పార్టీల నుండి నగేష్,ప్రశాంత్, అజయ్, కుమార్, అజయ్, సంతోష్ ,అనిల్,శ్రీకాంత్,సందీప్,వంశీ వీరితో పాటు మరికొందరు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన చింతకుంట విజయరమణా రావు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,గజవేన సదయ్య ,వీరయ్య, శ్రీధర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



ధర్మపురి,జూలై 04 మనం న్యూస్ : పేద విద్యార్థులకు మేమున్నామంటూ ధర్మపురి మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో గ ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలొ చదువుతున్న 55 మంది పేద విద్యార్థులకు జగిత్యాలకు చెందిన సామ ఉమాపతి,సంధ్యారాణి దంపతులు మంగళవారం బ్యాగులు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు ఏదైనా సాయం అందించాలని భావించిన ఉమాపతి ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్‌ను సంప్రదించగా,ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న వారందరూ పేద విద్యార్థులేనని,వారికి బ్యాగులు పంపిణీ చేయాలని సూచించారు. దాంతో ఉమాపతి 50 బ్యాగులు కొనుగోలు చేసి పాఠశాల ఆవరణలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్,ఉపాధ్యాయుడు బండి రమేష్,లయన్స్ క్లబ్ బాధ్యులు జక్కు దేవేందర్ పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన మున్సిపల్ చైర్మన్



కొత్తపల్లి ,జూలై 4 (మనం న్యూస్): కొత్తపల్లి పట్టణంలోనీ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివినబొద్దుల వినయ్ కుమార్ కు బాసర త్రిబుల్ ఐటీ లో ప్రవేశం పొందిన సందర్భంగా కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థి వినయ్ కుమార్ ను అభినందించారు. విద్యార్థి తండ్రి బొద్దుల శ్రీనివాస్ ప్రస్తుతం జిల్లా పరిషత్ హై స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. తన కుమారుని ప్రభుత్వ పాఠశాలలో చదివించి దీటైనా ర్యాంకు సాధించి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించే విధంగా తన కుమారుని ప్రోత్సహించిన బొద్దుల శ్రీనివాసును మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పోడు పట్టాల పంపిణీ ప్రక్రియను

# త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

మంచిర్యాల జూలై 4, మనం న్యూస్: జిల్లాలో అర్హులైన గిరిజన లబ్ధిదారులకు పోడు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండలంలో ఏర్పాటు చేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి ఆర్.డి.ఓ. శ్యామలాదేవితో కలిసి హాజరై పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏండ్లుగా అటవీ భూములను చదును చేసి సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజన లబ్ధిదారులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జూన్ 30న కొమురంభీం ఆసిఫాబాద్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు లాంఛనంగా పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో 2 వేల 403 మంది అర్హులైన గిరిజన లబ్ధిదారులకు 5 వేల 400 ఎకరాల సంబంధిత పోడు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో బెల్లంపల్లి నియోజకవర్గంలోనే 1 వేల 396 మందికి 3 వేల 300 ఎకరాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో గుర్తించి లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం త్వరగా పూర్తి



చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పోడు పట్టాలు పొందిన రైతుల బ్యాంక్ ఖాతాల వివరాలు సేకరించి వానాకాలం సంబంధించి రైతుబంధు డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట పండించకుండా పంట మార్పిడి చేస్తూ సాగు చేయాలని, వరిధాన్యం ఎక్కువగా సాగు చేయడంతో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పంట మార్పు చేసి కూరగాయలు, పత్తి ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

రాజన్న సిరిసిల్ల : వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.

జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల

- Friends Digitals, KNR - 7989030554

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076